విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 13, జనవరి 2023

ప్రజాస్వామ్య హక్కులను కాలరాసే జీవోను రద్దు చేయాలి

విశాలాంధ్ర - నంద్యాల : ప్రజాస్వామ్య హక్కులను కాల రాసేందుకు జారీచేసిన జీవో నెంబర్ ఒకటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నంద్యాల శ్రీనివాస కాంప్లెక్స్‌లోని ఎస్టియు భవన్లో గురువారం సిపిఐ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సిపిఐ జిల్లా అధ్యక్షుడు ఎస్.రంగనాయుడు అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు హాజరయ్యారు. రౌండ్ టేబుల్ సమావేశంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు మనియార్ ఖలీల్, టిడిపి ఫ్లోర్ లీడర్ మహబూబ్ వలి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా పక్రుద్దీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతలయ్య, ప్రసాద్, సిపిఎం పట్టణ కార్యదర్శి నరసింహులు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకయ్య, ఐయుఎంఎల్ జిల్లా కార్యదర్శి మౌలానా అబ్దుల్ సలాం, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు శ్యాంసుందర్ లాల్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి నరసింహులు, రైతు సంఘం జిల్లా కన్వీనర్ నారాయణ, జనసేన పార్టీ నాయకులు సందీప్, పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు రఫీ, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సుబ్బరాయుడు, సిపిఐ ఎం ఎల్ జిల్లా నాయకులు శంకర్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు చిన్న, పిడిఎస్సి జిల్లా నాయకులు రాంబాబు, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి మోట రాముడు, ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాముడు, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ధనుంజయుడు, ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి చౌడప్ప, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు భాస్కర్, సీపీఐ సీనియర్ నాయకులు సంజీవ తదితరులు పాల్గొని మాట్లాడారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు రామాంజనేయులు మాట్లాడుతూ ప్రతిపక్షాల గొంతు నొక్కెందుకే ఈ చీకటి జీవో తెచ్చారని, సీఎం జగన్ అధికారంలోకి వచ్చాక భావ ప్రకటనపై దాడి ఎక్కువైందని, ప్రజా సమస్యలపై ప్రశ్నించే వామపక్ష పార్టీల, ప్రతిపక్ష నాయకులను అడ్డుకునేందుకే ఈ జీవో తేవడం జరిగిందన్నారు. వైయస్ జగన్ తనకు తాను రాజుగా భావించి పాలన సాగిస్తున్నారని, ప్రజా సమస్యలపై ఆయన ఎవరిని కలవరని, ప్రజా సమస్యలపై ధర్నాలు, నిరసనలు తెలియజేసే ప్రతిపక్ష నాయకులను, వామపక్ష సంఘాల నాయకులను అడ్డుకున్నందుకే ఈ జీవోను తెచ్చారని ఆరోపించారు. సాక్షాత్తు ఢిల్లీలో పార్లమెంట్ సమావేశాల సమయంలో ఢిల్లీలోని జంతర్మంతర్ వద్ద ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలియజేస్తుంటారని, మరి ఇక్కడేమో నిరసన తెలిపుతుంటే ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. రాజశేఖర్ రెడ్డి పాలన చూసి జగన్ కు ఓటు వేశారు కానీ ఇలా మొండిగా వ్యవహరిస్తే జగన్ ఇంటికి పోయే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు పర్యటనల సమయంలో వామపక్ష, విద్యార్థి సంఘాల నాయకులు తమ నిరసన తెలుపుతూ వినతి పత్రాలు అందజేస్తారని, అలాగే కర్నూలులో రాయలసీమ యూనివర్సిటీ కోసం అనేక విద్యార్థి సంఘాల పోరాట ఫలితంగానే యూనివర్సిటీ కర్నూలుకు దక్కిందన్నారు. పర్యటన సమయంలో ప్రజా సంఘాలు నిరసన చేస్తే వారిని అడ్డుకునే హక్కు ఎవరిచ్చారని ప్రశ్నించారు. పత్రిక స్వేచ్ఛను కూడా జగన్ కాలరాసున్నారని, ధర్నాలు, డిమాండ్లు చేయకూడదని జగన్ పాలన సాగిస్తున్నారని, ఏపి జగన్ సొంత జాగీరా అని ప్రశ్నించారు. జీవోను రద్దు చేసేంతవరకు సిపిఐ ఆధ్వర్యంలో పోరాడుతామని, ఇప్పటికైనా జీవోను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ప్రసాద్, పట్టణ సహాయ కార్యదర్శి సోమన్న, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు సురేష్ పాల్గొన్నారు.

మిరప పంటను నాశనం చేసిన దుండగులు

విశాలాంధ్ర-బనగానపల్లి : బనగానపల్లె మండలం యాగంటిపల్లె గ్రామానికి చెందిన రామకృష్ణారెడ్డి అనే రైతు మిరప పంటను నాశనం చేసేందుకు గుర్తు తెలియని కొందరు దుండగులు కుట్ర చేసిన ఘటన వెలుగు చూసింది. బాధిత రైతు

తాను పంట సాగు చేసుకున్న 3 ఎకరాల మిరప పంటకు పురుగుల మందు పిచికారి చేసుకునే నిమిత్తం, ముందు రోజు సాయంకాలం నిలువ చేసుకున్న నీటి టాంక్ లో గుర్తుతెలియని వ్యక్తులు రాత్రి వేళలో నీటి టాంక్ లో గడ్డి మందు కలపడం జరిగింది. ఈ విషయం గ్రహించని రైతు మిరప పైరు కు పురుగుల మందు పిచికారి చేయడంవల్ల గడ్డి మందు ప్రభావంతో మిరప పంట పూర్తిగా ఎండి పోయింది. దీంతో సుమారు 4 లక్షల రూపాయలు అప్పుచేసి సాగు చేసుకున్న 3ఎకరాల మిరప పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది. మిరప పంటకు జరిగిన నష్టాన్ని వ్యవసాయ అధికారులకు పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధిత రైతు, రైతు ఫిర్యాదు చేయడంతో అధికారులు రైతు పొలాన్ని పరిశీలన చేశారు. ఒపంట సాగు నిమిత్తం చేసిన అప్పులతో పురుగులు మందు తాగి చావాల్సి వస్తుందని బాధిత రైతు రామకృష్ణారెడ్డి కుటుంబం కన్నీరు పెడుతుంది, ప్రభుత్వం ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని బాధిత రైతు కుటుంబం విజ్ఞప్తి చేస్తుంది.

బంగారు రెడ్డి మృతికి సీపీఐ సంతాపం

విశాలాంధ్ర - నంద్యాల : రైతు శ్రేయోభిలాషి, రైతు నాయకుడు నంద్యాల

మండలం చాబోలు గ్రామవాసి బంగారు రెడ్డి మరణం వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని సీపీఐ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు ఆయన మృతికి సంతాపంగా నిమిషం పాటు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి రంగనాయుడు, సహాయ కార్యదర్శి బాబాఫక్రుద్దీన్, సిపిఐ నాయకులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. అలాగే నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి చాబోలు గ్రామంలో వారి స్వగృహం వద్ద బంగారు రెడ్డి పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి అన్ని విధాలుగా అండగా ఉంటానని ధైర్యంగా ఉండాలని భరోసానిచ్చారు.

అధికారులపై ఆరోపణలు సరికావు

విశాలాంధ్ర - డోన్ రూరల్ : ప్రజలకు నిత్యం అదుబాటులో ఉండే పోలీసు అధికారులపై అసత్యఆరోపణలు సరికావని వైసీపీ నాయకులు మల్యాల భాస్కర్‌రెడ్డి ,గుమ్మకొండ సుధాకర్‌రెడ్డి, కొత్తకోట శ్రీను అన్నారు. గురువారం పట్టణంలోని కొత్తబస్టాండ్ సమీపంలో భాస్కర్‌రెడ్డి కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డోన్ ఎమ్మెల్యే బుగ్గన రాజేంద్రనాద్‌రెడ్డి అనుభవం ఉన్న పోలీసు అధికారులను డోన్ నియోజకవర్గానికి నియమించారన్నారు. డోన్ రూరల్ పోలీసుస్టేషన్‌లో ఎస్సై సురేష్ ఎలాంటి మాముళ్ళకు పాల్పడలేదన్నారు. పోలీసుస్టేషన్‌కు వచ్చే బాధితులకు నష్పక్షపాతంగా న్యాయం చేస్తున్నారన్నారు.ఎలాంటి సివిల్ పంచాయితీలు చేయడం లేదన్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు బొబ్బల శివరామిరెడ్డి, వెంకటాపురం గట్టు సుంకన్న, హనుమన్న ఉన్నారు.

పట్టణంలో మొబైల్ ఆధార్ క్యాంపు

విశాలాంధ్ర-చాగలమర్రి : పట్టణంలోని చాగలమ్మ చెంచు కాలనీలో ఎంపీడీవో చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మొబైల్ ఆధార్ క్యాంపు నిర్వహించారు.స్థానిక కాలనీ లో గురువారం ఇంటింటికి తిరిగి సర్వే నిర్వహించారు. వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టరు ఆదేశాల మేరకు మొబైల్ ఆధార్ క్యాంపు నిర్వహించామన్నారు. ఇంటింటికి తిరిగి కుటుంబాల వివరాలు, వారికి ఆధార్ ఉందా లేదా గుర్తించి లేని వారికి వెంటనే ఆధార్ వచ్చేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఈవోపీఆర్డీ నాగేంద్రయ్య, ఈవో సుదర్శన్ రావు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉగాదిలోపు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

విశాలాంధ్ర-మిడుతూరు: జగనన్న లేఅవుట్ లో నిర్మిస్తున్న ఇళ్లను ఉగాదిలోపు నిర్మాణాలు పూర్తి చేయాలని నందికొట్కూరు నియోజకవర్గ హౌసింగ్ ప్రత్యేక అధికారి రఘురాం పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని మిడ్తూర్ 1, బైరాపురం, జలకనూరు గ్రామాలలోని జగనన్న కాలనీ లేఔట్లలోని ఇళ్ల నిర్మాణాలను పరిశీలించడం జరిగింది. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను ఉగాది లోపు అధిగమించాలని లేనిచో చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలకు కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని వివరించి ఉగాది లోగా ఇల్లు పూర్తి చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. ఇల్లు మంజూరు అయ్యి 2 సంవత్సరాలు పూర్తి అయినా కూడా ఇంకా బేస్మెంట్ స్థాయిలో ఉండి పోయిన లబ్ధిదారులకు నోటీసులు ఇచ్చి వెంటనే మొదలు పెట్టేలా చూడలన్నారు. ఆర్థిక ఇబ్బందులున్న వారికి పొదుపు సంఘాల ద్వారా రుణ సదుపాయం కల్పించాలన్నారు. ప్రత్యేక అధికారి వెంట హౌసింగ్ డీఈఈ, ఏఈ ఉన్నారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, వీఆర్వోలు, వర్క్ ఇన్స్పెక్టర్లు, వాలంటీర్లు పాల్గొన్నారు.

సంక్రాంతి క్రీడా కబడ్డీ పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర-నందికొట్కూరు: పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు గురువారం జగనన్న సంక్రాంతి నియోజవర్గ స్థాయి క్రీడా కబడ్డీ

పోటీలను సీఈఓ రమణ, మున్సిపల్ కమిషనర్ కిషోర్, సీఐ సుధాకర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈప్రారంభోత్సవానికి మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, నందికొట్కూరు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తువ్వ చిన్న మల్లారెడ్డి, మిడుతూరు,సూపర్ బంగ్లా జడ్పిటిసి సభ్యులు యుగంధర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి నందికొట్కూరు ఎంపీపీ మురళి కృష్ణారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరు కావడం జరిగింది.చైర్మన్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపు ఓటమి లను సమానంగా తీసుకోవాలన్నారు. వైసిపి సీనియర్ నాయకులు ఎక్కల దేవి చంద్రమౌళి,49 బన్నూరు జగన్మోహన్ రెడ్డి, మిడుతూరు మండల వైసీపీ కన్వీనర్ లోకేశ్వర్ రెడ్డి, నాగిరెడ్డి, కౌన్సిలర్లు నాయక్, రావు ఫ్, చిన్న రాజు, ఉస్మాన్ బేగ్, అబ్దుల్ గఫార్, వీరబొమ్మ రూపా దేవి, సర్పంచులు, ఎంపీటీసీలు వైఎస్ఆర్సిపి నాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీశైలంలో సంక్రాంతి బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర - శ్రీశైలం : శ్రీశైలం మహా క్షేత్రంలో సంక్రాంతి బ్రహ్మోత్సవాల ప్రారంభ పూజలు గురువారం ఉదయం సాంప్రదాయ బద్ధంగా ఆలయ అర్చక వేద పండితులు ప్రారంభించారు.ఈప్రారంభ పూజల్లో ఆలయ కార్యనిర్వ హణాధికారి లవన్న పాల్గొన్నారు. ఏడు రోజులపాటు నిర్వహించే ఈ బ్రహ్మో త్సవాలు 18వ తేదీతో ముగుస్తాయి. లోక కళ్యాణం కోసం నిర్వహించే ఈ బ్రహ్మోత్సవాలు ప్రతిరోజు స్వామి అమ్మవార్లకు విశేష పూజలు అర్చనలు, రుద్ర హెూమము,చండీ హెూమము,నవగ్రహ మండపారాధనలు, కలశార్చనలు, జపాలు,పారాయణాలు,నిర్వహించడం జరుగుతుంది. ప్రారంభ పూజల్లో భాగం గా శివ సంకల్పం,గణపతి పూజ,చండీశ్వర పూజ, కంకణ పూజ,కంకణాధరణ, రిత్వి వరణం,అఖండ స్థాపన, అంకురార్పణ, ధ్వజారోహణ కార్యక్రమాలను గురువారం ప్రారంభించారు.ఈ విశేష కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారి ఎస్ లవన్న దంపతులు ఆలయ అర్చక వేద పండితులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కృషి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కృషి చేస్తామని మార్కెట్ కమిటీ గౌరవాధ్యక్షులు, ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి అన్నారు. గురువారం స్థానిక మార్కెట్ యార్డ్ లో పాలకవర్గ సమావేశంలో పాల్గొన్నారు. మార్కెట్ యార్డ్ కమిటీ అధ్యక్షులు గంధం రాఘవరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు గంగుల మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన మార్కెట్ యార్డ్ కమిటీ రైతుల అభివృద్ధి కోసం పని చేయాలన్నారు. రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు రైతులు అభివృద్ధి చెందే విధంగా కృషి చేయాలన్నారు. మార్కెట్ కమిటీ గోదాముల్లో రైతులు తమ ఉత్పత్తులు నిల్వ ఉంచుకునేలా చర్యలు చేపట్టామన్నారు. మార్కెట్ యార్డులో 7000 మెట్రిక్ టన్నుల సామర్థం ఉన్న గోదాములు రైతుల కోసం అందుబాటులో ఉంచామన్నారు.ఆయకట్టు రహదారులను నిర్మించి పొలాలకు రైతుల రాకపోకలను సులభతరం చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని

అధికారులను కోరామన్నారు. రైతుల ప్రయోజనాల కోసం అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. మార్కెట్ యార్డ్ కమిటీ అధ్యక్షులు గంధం రాఘవరెడ్డి మాట్లాడుతూ గోదాముల్లో బస్తాకు కేవలం మూడు రూపాయలు బాడుగ చెల్లించి ధాన్యాన్ని నిల్వ ఉంచుకొనేలా వెసులుబాటు కల్పిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ కార్యదర్శి నారాయణస్వామి, మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు పిక్కిలి నరహరి, డైరెక్టర్లు పాల్గొన్నారు.

చీకటి జీవోను రద్దు చేయండి

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల జిల్లా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్ర

ప్రభుత్వం తీసుకొని వచ్చిన చీకటి చట్టం జీవో నెంబర్ ఒకటికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా కార్మిక సంఘం ఏఐటియుసి ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు ఆందోళన చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సుంకయ్య పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ ఒకటి కాపీలను జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట దగ్ధం చేయడం జరిగిందని, కార్మికులు చేసే పనికి తగిన వేతనాలు అడగడం తప్పేనా అని నిలదీశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నంద్యాల జిల్లా కార్యవర్గసభ్యులు ప్రసాద్, ఏఐటీయుసీ పట్టణ సమితి కార్యదర్శి శ్రీనివాసులు, గిరిజన సమైక్య జిల్లా కార్యదర్శి మోటా రాముడు, గోస్పాడు మండలం ఏఐటీయూసీ కార్యదర్శి సుబ్బయ్య మహిళా సంఘం నాయకులు సుశీలమ్మ పాల్గొన్నారు.

విశాలాంధ్ర-కొలిమిగుండ్ల: ప్రజల హక్కులను కాలరాసే విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ ఒకటిని వెంటనే రద్దు

చేయాలని ఏఐటీయూసీ మండల కార్యదర్శి రామకృష్ణ డిమాండ్ చేశారు గురువారం మండల కేంద్రంలో సిపిఐ నాయకులు సూర్యనారా యణతో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఏఐటియుసి మండల సహాయ కార్యదర్శి వడ్డే మహేష్, జనసేన మండల అధ్యక్షులు పెద్దయ్య పాల్గొన్నారు.

విశాలాంధ్ర-నందికొట్కూరు : జీవో నెంబర్ ఒకటిని తక్షణమే రద్దు చేయాలని ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రఘురామమూర్తి డిమాండ్ చేశారు. గురువారం

ఏఐటీయూసీ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలోని స్థానిక పటేల్ సెంటర్ నందు ఏఐటీయూసీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జీవో నెంబర్ ఒకటిని రద్దు చేయాలని నిరసన వ్యక్తం చేశారు. ఏఐటియుసి పట్టణ నాయకులు శంకర్ నాయుడు, రాము,చంద్రశేఖర్, స్వాములు ప్రకాశం సురేష్ ఉస్మాన్ భాష పాల్గొన్నారు.

దేవుడిమాన్యంకు రక్షణ కరువైంది

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్ : మాన్యం భూములు ఆక్రమించుకొని కంచెలు వేసుకున్న, అమ్ముకున్న అధికారులకు పట్టడం లేదని శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మండలంలోని అమలాపురం - కృష్ణాపురం గ్రామాల పోలి మెరల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆక్రమించిన శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవస్థానం భూములను తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలతో కలిసి పరిశీలించారు. ఇరు గ్రామాల యువత కోసం కృష్ణాపురం గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్లు అమర్నాథ్, ఆంజనేయులు లు తమ సొంత డబ్బుతో క్రికెట్ గ్రౌండ్ సిద్ధం చేసుకుంటే దానిని కూడా ఆక్రమించుకునేందుకు పన్నాగం పన్ని గ్రౌండ్ ను ద్వంసం చెయ్యడం సిగ్గు చేటన్నారు. కృష్ణాపురం, అమలాపురం గ్రామాల వైసిపి నాయకులు దేవుని మాన్యం భూములు ఆక్రమించుకొని కంచెలు వేసుకున్న, అమ్ముకున్న అధికారులకు పట్టడం లేదని.. గ్రామ ప్రయోజనాల కోసం యువత ముందుకు వచ్చి క్రికెట్ గ్రౌండ్ సిద్ధం చేసుకుంటే వారి పై ఆక్రమణ కేసులు పెట్టి, దేశం కోసం పోరాడుతున్న ఆర్మీ జవాన్లు అని కూడా

చూడకుండా కేసులు పెట్టి వేధించడం తగదన్నారు. శ్రీశైలం నియోజకవర్గం లో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి పని అయిపోయింది అని, రానున్న తెలుగుదేశం ప్రభుత్వం లో క్రీడాభివృద్ధికి ఇదే స్థలాన్ని గ్రౌండ్ కు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఆక్రమణలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా వదిలేదిలేదని, అక్రమాలకు పాల్పడే అధికారులను సైతం విడిచిపెట్టే ప్రసక్తే లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పెద్ద స్వామి రెడ్డి,రాజా రెడ్డి, శివా రెడ్డి, నారాయణ రెడ్డి, ఎస్.కే ముర్తుజా, గోకారి, రాములు గౌడ్, బాబు పాల్గొన్నారు.

వైకాపా దుష్ట పాలనకు చరమగీతం పాడాలి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : వైకాపా దుష్ట పాలనకు ప్రజలు చరమగీతం

పాడాలని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి భూమా అఖిలప్రియ అన్నారు. గురువారం 11వ వార్డు టిడిపి కౌన్సిలర్ పసల భారతి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రానికి ఇదేం కర్మ కార్యక్రమంలో భూమా అఖిలప్రియ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె 11వ వార్డులో ఇంటింటికి తిరిగి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ టీడీపీ చేపట్టిన ఇదేం కర్మ కార్యక్రమానికి ప్రజలు స్వచ్ఛందంగా హాజరవుతున్నారన్నారు. టిడిపి పర్యవేక్షకులు వెంకట శివుడు యాదవ్, నంద్యాల పార్లమెంట్ అధికార ప్రతినిధి పసల రాము యాదవ్, కౌన్సిలర్ హుస్సేన్ బాషా, మాజీ జెడ్పిటిసి చాంద్ భాషా, తెదేపా నాయకులు గుండా మణి, మాజీ కౌన్సిలర్ అబ్దుల్ సలాం, సోముల శేఖర్ రెడ్డి, కాంట్రాక్టర్ నన్నే బై గారి జిలాన్, నూర్జహాన్, బాలిరెడ్డి, మిట్టపల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - డోన్ : రాష్ట్రంలో జరుగుతున్న దుష్టపాలనకు చరమగీతం

పాడాలని టీడీపీ డోన్‌నియోజకవర్గం ఇన్‌చార్జి దర్మారం సుబ్బారెడ్డి అన్నారు. గురువారం ఇదేంఖర్మ కార్యక్రమంలో భాగంగా డోన్ పట్టణ అధ్యక్షులు సీఎం శ్రీనివాసులు అధ్యక్షతన పట్టణంలోని కూరగాయల మార్కెట్, గాంధీ సర్కిల్‌లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ, నాయకులు గంధం శ్రీను, మురళీకృష్ణాగౌడ్, శ్రీనివాసులుయాదవ్, గోవిందు, గౌతమ్‌రెడ్డి, జలదుర్గం విష్ణు, మధుసూధన్‌రెడ్డి పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యం

విశాలాంధ్ర- పాణ్యం : వైసిపి అధికారంలోకి వచ్చి మూడున్నర సంవత్సరాలు

అవుతున్న రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమని మాజీ సర్పంచ్ గంగా నారాయణ అన్నారు.మండల పరిధిలోని కొండ జూటూరు గ్రామంలో మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ గౌరు చరితారెడ్డి ఆదేశాల మేరకు మాజీ సర్పంచ్ గంగా నారాయణ ఆధ్వర్యంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. కార్యక్రమంలో సంజన్న, మల్లయ్య,రమేష్, రామయ్య,భోగేశ్వరుడు,సుబ్బారాయుడు పాల్గొన్నారు.

సంక్షేమం కోసమే గడప గడప కార్యక్రమం

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డు

పక్కిరిపేటలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం వార్డు కౌన్సిలర్ షహనాజ్ వార్డు ఇంచార్జ్ రహంతుల్లా ఆధ్వర్యంలో 74వ రోజు నిర్వహించిన కార్యక్రమంలో నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి పాల్గొని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో దృఢ సంకల్పంతో రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా మా సమస్యలు పరిష్కారమవుతున్నాయని. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు ఎంతో సంతృప్తినిస్తున్నాయని ప్రజలు ఎమ్మెల్యేకు తెలియజేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ మాబునిసా, మున్సిపల్ వైస్ చైర్మన్ పాంషావలి, వైఎస్ఆర్సిపి కౌన్సిలర్స్, వార్డు వైసిపి నాయకులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

ఎస్టీ,ఎస్సీ,బీసీ సంక్షేమ పథకాలు కనుమరుగు

విశాలాంధ్ర - నంద్యాల రూరల్ : వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్టి, ఎస్సి ,బిసి కులాలకు చెందిన సంక్షేమ పథకాలు కనుమరుగవుతున్నాయని ఏపీ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శిమో టా.రాముడు అన్నారు. గురువారం సీపీఐ కార్యాలయం నందు ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో ఎస్సీ ఎస్టీ బీసీ కులాలకు ఆయా కార్పొరేషన్ల ద్వారా రుణాలు మంజూరు అయ్యేవని అందువల్ల అర్హులైన వారు లబ్ధి పొంది వివిధ రకాల వ్యాపారాలు చేసుకుంటూ అభివృద్ధి చెందే వారన్నారు.వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధికి పథకాలు మంజూరు చేయకపోగా నవరత్నాల పేరుతో ప్రజలకు మాయ మాటలు చెప్పి మోసం చేయడం చాలా దారుణంగా ఉందన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ప్రక్కదోవపడుతున్నాయని ఆయన ఆరోపించారు. సబ్ ప్లాన్ నిధులు ఏ పనులకు ఉపయోగిస్తున్నారో, ఎలా ఖర్చు చేస్తున్నారో తెలియపరచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎస్టి ఎస్సీ బీసీ కులాల అభివృద్ధి కోసం పథకాలు విడుదల చేయాలని అలాగే ప్రత్యేకమైన నిధులు కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు.

గ్రామంలో బాల్ బాడ్మింటన్ టోర్నమెంట్

విశాలాంధ్ర-వెలుగోడు : వెలుగోడు గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా జనవరి 13, 14 తేదీలలో నంద్యాల, కర్నూలు జిల్లాల స్థాయి బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంటు నిర్వహించబడునని వైసిపి మండల అధ్యక్షుడు అంబాల ప్రభాకర రెడ్డి, జెడ్పిటిసి తనయుడు షంసిర్ తెలిపారు. స్థానిక జెడ్పి హైస్కూల్ ఆవరణలో నిర్వహించే ఈ పోటీలో ఆసక్తి గల క్రీడాకారులు పాల్గొనాలని కోరారు.ఎంట్రీ ఫీజు రూ.300 చెల్లించి క్రీడాకారులు తమ పేర్లు నమోదు చేసుకోవాలని, ఉచిత భోజనము మరియు వసతి సౌకర్యములు కల్పించబడునని అన్నారు.క్రీడాకారులు తమ ఆధార్ కార్డును తప్పక సమర్పించాలని తెలిపారు.

గ్రామంలో అభివృద్ధికి బాటలు

విశాలాంధ్ర-నందికొట్కూరు : మండల పరిధిలోని మల్యాల గ్రామం అంటేనే

ఒకప్పుడు ఫ్యాక్షన్ గ్రామం అయితే ప్రస్తుతం వైఎస్ఆ ర్సిపి ఎమ్మెల్యే ఆర్థర్ ఫ్యాక్షన్ కు రూపు మాపే దిశగా గ్రామంలో అభివృద్ధి కి బాటలు వేయడం జరిగింది. గురువారం గడపగడప మన ప్రభుత్వ కార్యక్రమం చివరి రోజు సందర్భంగా గ్రామంలో గడపగడప తిరుగుతూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది.ఈ విధంగా వైఎస్ఆర్సిపి ప్రభుత్వం మూడున్నర సంవత్సర కాలంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల లను వివరిస్తూ ప్రజలకు తెలియజేయడం జరిగింది. రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ సుకుర్మియా,నందికొట్కూరు సింగిల్ విండో చైర్మన్ సగినేల ఉషనయ్య, గ్రామ వైసిపి నాయకులు శంకరయ్య, ఎంపీడీవో శోభారాణి, మండల వ్యవసాయ అధికారిని శ్రావణి,విద్యుత్తు ఏఈ రాముల నాయక్, వివిధ శాఖల అధికారులు,సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

విశాలాంధ్ర-కొలిమిగుండ్ల: ఎక్కడో పుట్టి ఇక్కడే చదువుకున్నామని పదవ

తరగతి పూర్వ విద్యార్థులు అటహాసంగా ఆనందంగా సంబరం చేసుకు న్నారు. గురువారం మండలంలోని అంకిరెడ్డిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల యందు 2002-2003 విద్యా సంవత్సరంలో పదవ తరగతి అభ్యసించిన 52మంది విద్యార్థులు సమావేశం ఏర్పాటు చేసుకుని అపూర్వంగా కలుసుకున్నారు.విద్యను బోధించి వెలుగులు నింపిన నాటి గురువులను ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. 20 సంవత్సరాల తర్వాత అందరూ ఒకే చోట కలుసుకోవడంతో ఆనందాలు వెల్లి విరిసాయి. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరిస్తూ తాము చేపట్టిన వృత్తులు, స్థిరపడిన రంగాలపై మాట్లాడారు. పాఠశాలలో విద్యను అభ్యసించేటప్పుడు చేసిన చిలిపి చేష్టలు, హృదయాలలో నిలిచిపోయిన ఆనంద జ్ఞాపకాలను స్మరించుకున్నారు. సరైన మార్గంలో తమను నడిపించేందుకు గురువులు పడ్డ శ్రమను ఆనందోత్సవాల మధ్య గుర్తు చేసుకున్నారు. అప్పటి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దానమయ్య ,ఉపాధ్యాయులు సెల్వరాజ్, బాలసుబ్బారెడ్డి, సునీల్ రాజ్ ,గురువయ్య ,చంద్రశేఖర్, సుజాత, శ్రీకళ, ఓబులేసు, రవి ప్రకాష్ రెడ్డి, శ్రీనివాసులు ,సీతారామయ్య తదితరులను శాలువాలు కప్పి పూలమాలలు వేసి పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రమణ, నారాయణస్వామి, రవి ,రామచంద్రారెడ్డి, శివ నాగేష్, ఫాతిమా, రసూల్‌బి,పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ఆర్టీసీ బస్సు

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్: మండల పరిధిలోని కరివేన గ్రామం నందు డి పాల్ స్కూల్ దగ్గర గురువారం రోడ్డు ప్రమాదంసంభవించింది. ఎదురెదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనం ఢీ కొన్నాయి క్షేత్ర గాత్రులు కరివేన గ్రామానికి చెందిన వారిని గుర్తించిన పోలీసులు, మహేష్, సుబ్బన్న, వెంకటరమణ అనే ముగ్గురు యువకులు తీవ్ర గాయాలు స్థానికులు గమనించి హుటా హుటిన ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం ఇద్దరికీ పరిస్థితి విషమించడంతో వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం108 వాహనంలో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న ఆత్మకూరు ఎస్సై కృష్ణమూర్తి ఘటన స్థలానికి చేరుకొని ఎస్సై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతామన్నారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 13, జనవరి 2023

వైసిపి నాయకులు పెన్షన్ వారోత్సవాలు చేసుకోవడం చాలా విడ్డూరం

విశాలాంధ్ర - నందవరం : వైసిపి నాయకులు పెన్షన్ వారోత్సవాలు చేసుకోవడం చాలా విడ్డూరంగా ఉందని టీడీపీ జిల్లా ఉపాధ్య క్షులు దేశాయ్ మాధవరావు,మండల ఉపాధ్యక్షులు కాశింవలి,పులిచింత బండెగురు స్వామి, రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షులు నారాయణ రెడ్డి, అన్నారు. గురువారం మాజీ ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు నందవరం లో స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో తొలగించిన పెన్షన్లు పునరుద్ధరించాలని కోరుతూ ఎంపిడిఓ కు వినతిపత్రాన్ని అందజే శారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. అధికారంలోకి వచ్చిన వెంటనే వృద్ధులందరికి 3 వేల రూపాయలు పెన్షన్ ఇస్తాం, ఇంట్లో ఎంతమంది అర్హులు ఉంటే అంతమందికి పెన్షన్ అందిస్తామని చెప్పి తీరా అధికారా వైసిపి పార్టీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుండి ఇంటికి ఒకే పెన్షన్, కరెంటు బిల్లులు, ఐటి, కుటుంబంలో ఎవరో ఒకరు ఉద్యోగులు ఉన్నారని, పొలం ఉందని, స్వంత ఇల్లు ఉందని ఎదో ఒక కారణం చూపి అనేక మంది పెన్షన్ లబ్దిదారులను తొలగించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు దావీదు, వీరేష్,విశ్వనాథ్,బాలరాజు,జబ్బర్, షరీఫ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

32వ వార్డులో త్రాగునీరు సమస్యను పరిష్కరించాలి

విశాలాంధ్ర-ఎమ్మిగనూరు : ఎమ్మిగనూరు పట్టణంలోని 32 వ వార్డులో సంజీవ్ నగర్ సమీపంలో ఉన్న గొట్టుల భిడు కాలనీలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కాలనీ మహిళలతో మున్సిపల్ కార్యాలయం ముందు కాలి బిందెలతో ధర్నా చేపడం జరిగిందని లిభారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పంపన గౌడ్, పట్టణ సహాయ కార్యదర్శి బాలరాజు, సమీవుల్లా తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ 32 వార్డ్ లో ఆ కాలనీ ఏర్పడి దాదాపు 20 సంవత్సరాలు కావస్తున్నా,ఆ కాలనీలో అనేకమంది కుటుంబాలు జీవనం గడుపుతున్నప్పటికీ కనీస సౌకర్యాలు త్రాగనీరు, సిసి రోడ్లు, డ్రైనేజీలు,వంటివి లేక ఆ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు.ఈ కాలనీలో సౌకర్యాలు కల్పించాలని 20 సంవత్సరాల నుంచి అనేక సందర్భాల్లో వార్డు కౌన్సిలర్లకు, ఎమ్మెల్యేలకు, మున్సిపల్ కమిషనర్లకు విన్నవించిన ఏ మాత్రం స్పందించకుండా లిచౌటోని చెవులో శంఖం ఊదినట్లులి చందంగా ఉందని వారి తెలిపారు. మున్సిపల్ కమిషనర్ అధికార పార్టీ నాయకుల కాలనీలకు సీసీ రోడ్లు, డ్రైనేజీలు,ఏర్పాటు చేస్తున్నారని, పేద ప్రజలు జీవనం గడుపుతున్న కాలనీలలో మున్సిపల్ కమిషనర్ ఆ వైపు కన్నెత్తి చూడడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు,ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ కేంద్రం నుండి 14వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా తక్షణమే ఈ కాలనీలో తాగినీటి పైప్ లైన్లు,సిసి రోడ్లు, డ్రైనేజీలు,ఏర్పాటు చెయ్యాలని వారు డిమాండ్ చేశారు. ఆ కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించకపోతే సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కాలనీ ప్రజలతో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ కు వినీత్ పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ ప్రజాసంఘాల నాయకులు ఎం సత్తన్న,మన్సూర్, , మల్లికార్జున గౌడ్, తిమ్మ గురుడు రామంజి, వీరేష్, ఖజా, ఇస్మాయిల్, సుంకన్న ,నరసింహ, బుజ్జి, షేక్షావలి,ఈరమ్మ, తదితర వార్డు మహిళలు పాల్గొనడం జరిగింది.

ఉద్యోగులు సమయపాలన పాటించాలి

విశాలాంధ్ర-సి.బెళగల్ : సచివాలయాల్లో పనిచేసే ఉద్యోగులు సమయ పాలన పాటించి పని నిమిత్తం వచ్చి న వారికి సచివాలయ ఉద్యోగులు అందు బాటులో ఉండాలని మండల అభి వృద్ధి అధికారి ఏసిరాముడు అన్నారు. గురువారం మండల కేంద్రమైన సి.బెళగల్ లోని ఒకటవ సచివాలయం ను ఆయన తనిఖీ నిర్వహించి సచివాలయ ఉద్యోగులతో మాట్లాడుతూ ఆధార్ సెంటర్లో జరగవలసినటువంటి సర్వీసెస్ కార్యక్ర మాలు ప్రజలకు అందుబాటులో ఉండేలాగా ప్రజలందరికీ తెలియజే యలా ముమ్మరంగా ప్రచారం చేయాలని అవసరం నిమిత్తం వచ్చే ప్రతి పౌరుడు కూడా ఆధార్ సెంటర్లో తన సేవలు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. అదేవిధంగా ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డు ఈ కేవైసీ ఆక్టివిటీ రైస్ కార్డు ఈ కేవైసీ పెండింగ్ ఉన్నటువంటివి క్లియర్ చేయాలని ఆదేశించడం అయినది. ప్రత్యేకంగా సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించి రిజిస్టర్ మైంటైనింగ్ చేయాలని అలాగే మూమెంట్ రిజిస్ట్రేషన్ పకడ్బందీగా మెయింటైన్ చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి తో పాటు సిబెళగల్ గ్రామ సర్పంచ్ ఎం పాండురంగన్న మరియు సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

వివేకనందుడే నేటి యువతకు ఆదర్శం

విశాలాంధ్ర - దేవనకొండ : వివేకనందుడే నేటి యువతకు ఆదర్శమని

విశ్రాంత ఉపాధ్యాయులు కె.ఉచ్చిరప్ప,ఎఫ్ఆర్హైస్కూల్ కరస్పాండెంట్ రఘునాథ్లు అన్నారు. గురువారం స్థానిక ఎఫ్ఆర్ హైస్కూల్ నందు స్వామి వివేకానంద జయంతి నిర్వహించారు. వేదాంతం, యోగం, తత్వ శాస్త్రం ఆధ్యాత్మిక శాస్త్రాల పట్ల అవగాహన, స్వచ్ఛమైన అనంతమైన పవిత్రమైన ఆలోచన ప్రమాణాలకు మాత్రమే నమస్కరిస్తానని వివేకనందుని గొప్ప తనానికి నిదర్శనం అన్నారు. రాజయోగము, కర్మయోగము, భక్తియోగము, జ్ఞానయోగం, అనే గ్రంథాలను రచించడం జరిగిందన్నారు. అమెరికా, యూరప్ దేశాలలో ప్రజలు ఆయన ప్రసంగానికి బ్రహ్మరథం పట్టారని, హిందూ మత ఔన్నత్యాన్ని,సనాతన ధర్మాన్ని,భారతీయుల సంస్కృతి సాంప్ర దాయాల శైలిని ప్రపంచానికి చాటిచెప్పిన మహానుబావుడన్నారు. ఈ సమా వేశంలో పులికొండ రామాంజనేయులు,మద్దిలేటిస్వామి, శ్రీనివాస యాదవ్, హనుమంతు,శివాజీ,భీమేష్,కౌలుట్ల, సమరత ఫౌండేషన్ వీరేష్, మల్లికార్జున రెడ్డి,రంగన్న, రంగస్వామి బిజెపిమండలఅధ్యక్షులురవికుమార్, పాల్గొన్నారు.

ధరలను అదుపు చేయడంలో ప్రభుత్వం విఫలం

విశాలాంధ్ర - వెల్దుర్తి : నిత్యవసర వస్తువుల ధరలను అదుపు చేయడంలో

జగన్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని టిడిపి మండల అధ్యక్షులు బలరాం గౌడ్ అన్నారు వెల్దుర్తి పట్టణంలో గురువారం 15 వార్డులో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో నిర్వహించారు కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రజలతో మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో మనమంతా కలిసి తెలుగుదేశాన్ని గెలిపించుకుందామని అన్నారు ఈ కార్యక్రమంలో చిన్న గోపాల్ గౌడ్ సుధాకర్ గౌడ్, బజారు మెకానిక్ నారాయణ వీరభద్రుడు మోసయ్య అనుకలి కిట్టు టిడిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

నీరు అందించడంలో విఫలమైన అధికారులు

విశాలాంధ్ర-మంత్రాలయం : భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యం

లో మంత్రాలయం తహసిల్దార్ ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్యాదవ్ మాట్లాడుతూ మంత్రాలయం మండలం సుగుర్ గ్రామంలో గత మూడు నెలల నుంచి ప్రజలకు తాగునీటి అందించకుండా తాగే నీరు శుద్ధి చేయ కుండా డిఆర్ఎస్ డిపార్ట్మెంట్ వారు నీరు శుద్ధి చేయకుండా ప్రజలకు సరఫరా చేస్తున్నారు. ఈ నీరు తాగి చిన్నపిల్లలు పెద్దలకు జ్వరాలు వాంతు లు విరోచనాలు అవుతున్నాయి. కానీ ఇంత జరుగుతున్న తాగినాటి సమస్య గురించి అధికారులు పట్టించుకోలేకపోవడం అంటే చాలా సిగ్గుచేటు అని అధికారులు మొద్దు నిద్ర వీడి సూగురు గ్రామానికి వెంటనే తాగునీటి సమస్యలు తీర్చాలని మంత్రాలయం డిప్యూటీ తాసిల్దార్ గారికి డిమాండ్లతో కూడుకున్న వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఇప్పటికైనా తాగునీటి సమస్య పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేస్తామని సిపిఐ పార్టీగా హెచ్చరిస్తున్నాం. సామేలు శాంతి, రాజు, నాగరాజు, అంజనప్ప ,ఈరన్న, రాజేష్, అనిల్,దేవదాస్,గాబ్రెల్ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ హాస్టల్లు ప్రారంభం

విశాలాంధ్ర-కోసిగి : మండలంలో నాలుగు సీజనల్ హాస్టల్లను

ప్రారంభించినట్లు ఏపీఎం సత్యమ్మ తెలిపింది. గురువారం గ్రామంలోని చాకలి గేరి, ఆదిఆంధ్ర పాఠశాల నందు అదేవిధంగా మండల పరిధిలోని ఐరనగల్, కందుకూరు గ్రామాల్లో ఎంపీపీ పెండేకల్.ఈరన్న అధ్యక్షతన , వైసీపీ మండల కన్వీనర్ బెట్టన్న గౌడ్ , ఐరనగల్ సర్పంచ్ రామాంజనేయులు ఆధ్వర్యంలో నాలుగు సీజన్ హాస్టల్ లను ప్రారంభించడం జరిగిందన్నారు .ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ మండలంలో ఉండే చదువుకున్న విద్యార్థులు , మరియు ఎవరు లేని పిల్లలు వలసలకు వెళ్లకూడదని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా సీజనల్ హాస్టల్ లను ఏర్పాటు చేసిందన్నారు. వలసలకు వెళ్లే తల్లిదండ్రులు తమ పిల్లలను ఇంటి వద్ద కాకుండా సీజనల్ హాస్టల్లో చేర్పించి వారి విద్యాబివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ సీజనల్ హాస్టల్లో చదువుతోపాటు,అన్ని వసతులు ఉంటాయన్నారు. ఈ సీజనల్ హాస్టల్ లను గ్రామాల్లో ఉన్న పొదుపు లక్ష్మి గ్రూపు సభ్యులు నడుపుతారన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు నాగేష్ ,పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పొదుపు లక్ష్మి సి ఆర్ పి లు , సిఆర్పి అనంతరాం ,కుక్ కం హెల్పర్లు, తదితరులు పాల్గొన్నారు.

జీవో నెంబర్ 1ని రద్దు చేయాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీఓ నెం -1 రద్దు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ మునెప్ప, ఎఐటియుసి రాష్ట్ర నాయకులు బి రమేష్ జె. లలితమ్మ ఎన్ మనోహర్ మాణిక్యం ఏఐటీయుసి నగర కార్యదర్శి జి చంద్రశేఖర్ లు డిమాండ్ చేశారు. గురువారం ఏఐటీయూసీ రాష్ట్ర సమితి పిలుపుమేరకు నేడు కర్నూల్ కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి ఏఐటియుసి నగర అధ్యక్షులు బి వెంకటేష్ అధ్యక్షతన జరిగింది .ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జనవరి 1న ర్యాలీలు బహిరంగ సభలు నిరసనలు తెలపరాదని జీవో విడుదల చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తక్షణమే జీవో నెంబర్ ఒకటి రద్దు చేయాలని వారు డిమాండ్ చేస్తారు. భారత రాజ్యాంగం ఆర్టికల్ 19 ప్రకారం భారత పౌరులు ప్రభుత్వాన్ని తమ సమస్యల పరిష్కారం ప్రశ్నించే హక్కు ,విమర్శించే హక్కు ,నిరసనలు తెలిపే హక్కులను ప్రసాదించిందన్నారు. ఇది రాష్ట్ర ప్రభుత్వం అర్థం చేసుకొని జీవో నెంబర్ ఒకటిని రద్దు చేయాలని కోరారు. ఏఐటీయూసీ డిప్యూటీ సెక్రటరీ రామాంజనేయులు, ఆటో యూనియన్ నాయకులు ఈశ్వర్, రాము, గణేష్,శీను నాయక్ ,ఖలీల్, హమాలీ కార్మిక సంఘ నాయకులు వెంకటేష్, గోకారి, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు నల్లన్న ,రేణుక,ఈర్మియా, హెూటల్ వర్కర్స్ యూనియన్ పురుషోత్తం, రంగనాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ ఒకటి రాజ్యాంగ హక్కులను కాలరాస్తుందని సీపీఐ పట్టణ,మండల కార్యదర్శిలు సుదర్శన్, బసాపురం గోపాల్, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి ఓబి.నాగ రాజు, నియోజక ఆర్గనైజింగ్ కార్యదర్శి వెంకన్న,ఉప ప్రధాన కార్యదర్శి ప్రకాష్, కల్లుబావిరాజు, సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి విజయ్ ప్రభుత్వాన్ని హెచ్చరిం చారు. గురువారం సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. అనంతరం సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్కు వినతిపత్రం సమర్పించారు. ఏఐవై ఎఫ్ పట్టణ అధ్యక్షుడు రమేష్, రంజిత్ కుమార్ గౌడ్,లింగప్ప ఉన్నారు.

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : రాష్ట్ర ప్రభుత్వం బ్రిటిష్ కాలం నాటి చీకటి జీఓ. నెంబర్ 1 1861 ను తీసుకొని రావడం ప్రజాస్వామ్య దేశములో చీకటి జివోలు తెచ్చి (ప్రజాస్వామ్యాన్ని కాలరాయడం,ప్రభుత్వం నియంతన పోకడలు తీసుకో వడం, సమ్మెలు,ధర్నాలు,రాస్తారోకోలు ర్యాలీలు,నిర్వహించరాదని,ప్రభుత్వం జీఓలు తిసుకురావడం సిగ్గుచేటని ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు సత్య న్న, ఏఐటీయూసీతాలుక కార్యదర్శి బాలరాజు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పంపన్న గౌడ్ లు అన్నారు. తచ్చనమే ఈ జీఓ నెంబరును రద్దు చేయకపోతే ప్రభుత్వానికి పథనం తప్పదని వారు హెచ్చరించారు. తిమ్మగురుడు, వీరేష్, సమీవుల్లా, రామం జి, మల్లికార్జునగౌడ్, వీరామాజీగౌడ్, వీరేంద్ర,నరసిములు, ఖాజా, ఇస్మాయిల్, మళ్ళీ,నాయుడు,మాన్సూర్ ,విశా షేక్షావాలి, సుంకన్న పాల్గొన్నారు.

విశాలాంధ్ర-కోసిగి : రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ ఒకటిని రద్దు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్రసమితి పిలుపుమేరకు స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు జీవో నెంబరు ఒకటిని రద్దు చేయాలని కోరుతూ గురువారం నిరసన వ్యక్తం చేశారు.మండల సిపిఐ సహాయ కార్యదర్శి కె.ఉలిగయ్య అధ్యక్షతన ముఖ్య అతిథులుగా ఏఐటియుసి తాలూకా కార్యదర్శి పల్లిపాడు.టీ. లోకేష్ మాట్లాడుతూ కార్మికులు,కర్షకులు,వలస కార్మికులు మండలంలో అధిక సంఖ్యలో ఉన్నారనీ , వారి సమస్యలు పరిష్కారం కోసం అనునిత్యం ధర్నాలు రాస్తారోకోలు చేయటం జరుగుతుందని కావున, భారత రాజ్యాంగంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పొందు పరిచిన పరిచిన సమాన హక్కులను కూడా రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించడం సరికాదన్నారు. వెంటనే జీవన్ రద్దు చేయాలని మండల ఆర్.ఐ.తిక్క స్వామి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం తాలూకా అధ్యక్షులు ఎం. గోపాల్ ,ఏఐవైఎఫ్ తాలూకా ప్రధాన కార్యదర్శి బి. రాజు,ప్రజా సంఘాల నాయకులు సిద్దయ్య,ముకప్ప,వీరన్న తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-ఆస్పరి : రోడ్డుషోలు, సభలు, సమావేశాలపై నిషేధం విధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ ఒకటిని రద్దు చేయాలని ఏఐటియుసి మండల కార్యదర్శి కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. గురువారం ఏఐటియుసి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందని విమర్శించారు. ప్రజా ఉద్యమాలను అణచివేసే కుట్రలో భాగమే ఈ జీవో అని ఆరోపించారు. అనంతరం జూనియర్ అసిస్టెంట్ లక్ష్మన్నకు వినతి పత్రాన్ని అందజేశారు.హమాలీ సంఘం అధ్యక్ష కార్యదర్శులు హనుమంతు, జైపాల్ సిపిఐ సీనియర్ నాయకులు ఉరుకుందప్ప, ఏఐటీయూసీ నాయకులు గోవిందు, బన్నీ, బజారి, చిన్న పెద్దయ్య, రామాంజిని, తాయన్న, లక్ష్మన్న, రంగస్వామి, మహానంది, రవి, సంజన్నలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-దేవనకొండ రూరల్ : ఏఐటియుసి రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా కర్నూల్ జిల్లా దేవనకొండ (ఏఐటీయూసీ అనుబంధ) ఏపీ ప్రభుత్వ పాఠశాలల ఆయా అండ్ స్వీపర్స్ యూనియన్ సమావేశం జరిగినది .ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన లియూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివ బాలకృష్ణ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం 1861 ఆక్ట్ ప్రకారం జీవో నెంబర్ ఒకటిని ప్రవేశపెట్టిప్రజా సంఘాలు కార్మిక సంఘాలు ప్రతిపక్షాలు ధర్నాలు రాస్తారోకోలు సభలు సమావేశాలు పెట్టకూడదని ఆంక్షలు విధించడాని ఏఐటీయూసీగా తీవ్రంగా ఖండిస్తున్నామన తెలిపారు. ప్రజా సమస్యల మీద కార్మికుల హక్కులు మీద పోరాడేందుకు ప్రతి పౌరుడికి ఉందని అలాగే కార్మికుల హక్కులను కాలు రాసి జీవో నెంబర్ ఒకటిని తక్షణమే రద్దు చేయాలని లేని పక్షాన కార్మిక సంఘాలను కలుపుకొని జీవో నెంబర్ 1రద్దయ్యే వరకు పోరాటం కొనసాగిస్తా మని జీవో నెంబర్ వన్ కాపీలను దగ్ధం చేయడం జరిగిందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా జీవో నెంబర్ ఒకటి నీ రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

స్కూల్ ఆయాల నూతన కమిటీ ఎన్నిక

దేవనకొండ మండలంలో స్కూల్ ఆయ అండ్ స్వీపర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) నూతన కమిటీ ఎన్నుకోబడింది .అధ్యక్ష, కార్యదర్శులుగా బి.లక్ష్మి, వై. మహాదేవమ్మా, కోశాధికారిగా మాబున్నిసా లతో పాటు 9 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగిందని వారు తెలిపారు.ఏఐటీయూసీ మండల నాయకులురామంజి,రవి,భాస్కర్,రామాంజనేయులు,మధు,పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పత్తికొండ : రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన చీకటి జీవో నెంబర్ 1 ను తక్షణమే రద్దు చేయాలని ఏఐటియుసి జిల్లా డిప్యూటీ కార్యదర్శి ఎన్. కృష్ణయ్య, సిపిఐ మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్ లు డిమాండ్ చేశారు. గురువారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో స్థానిక చదువుల రామయ్య భవనం నుండి పట్టణ పురవీధుల గుండా ర్యాలీ చేపట్టి అంబేద్కర్ సర్కిల్ కూడలిలో ఏఐటీయూసీ తాలూకా అధ్యక్షులు నెట్టికంటయ్య అధ్యక్షతన ధర్నా నిర్వహించడం జరిగింది. అర్ధరాత్రి తీసుకువచ్చిన చీకటి జీవోను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు గురుదాస్, ఏఐటి యుసితాలూకా కార్యదర్శిరంగన్న, సిపిఐ తుగ్గలి మండల కార్యదర్శి సుల్తాన్, పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, ఏపీ రైతు సంఘం తాలూకా అధ్యక్షులు కారన్న, నాయకులు రాజప్ప, నాగరాజు, ఉచ్చన్న, కాశీ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - హాలహర్వి : మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్

కార్యాలయం నందు సంక్రాంతి సందర్భంగా విశాలాంధ్ర క్యాలెండర్ ను హాలహర్వి సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులకు ప్రజలకు మధ్య వారధిగా పనిచేసే నిజాన్ని నిర్భయంగా ప్రజల్లోకి తీసుకుపోయేది విశాలాంధ్ర పత్రిక అని ఆయన అన్నారు. ప్రతి సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరించబడాలని కొనియాడారు. హెడ్ కానిస్టేబుల్ గిడ్డయ్య, అయ్య స్వామి,గోవర్ధన్,రాజశేఖర్, తోటి పత్రికా విలేకరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాలు తనిఖీ

విశాలాంధ్ర - వెల్దుర్తి : పట్టణంలోని ఎరువుల దుకాణాలను పురుగు మందుల దుకాణాలను గురు వారం మండల వ్యవసాయ అధికారి అక్బర్ బాషా తనిఖీలను చేపట్టారు. దుకాణదారు లతో వారు మాట్లాడుతూ అనుమతులు ఉన్న మం దులను పురుగు మందు లను మాత్రం అమ్మాలని అన్నారు.చెరువులను ఈ పాస్ ద్వారా విక్రయించాలని అన్నారు. నాణ్యత ప్రమాణాలను నిమిత్తము పురుగు మందుల నమూనాలను సేకరించి ల్యాబ్కు పంపడ మైందన్నారు. చెరువుల దుకాణాల్లో ఎరువులను పురుగు మందుల స్టాకు లను రిజిస్టర్లను స్టాక్ బోర్డులను లైసెన్సులను అనుమతి పత్రాలను తనిఖీలు చేపట్టారు.

గిరిజనుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర - పత్తికొండ : గిరిజనుల సంక్షేమమే తమ ప్రభుత్వ

ధ్యేయమని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు. గురువారం గడప గడ కు మన ప్రభుత్వం కార్య క్రమంలో భాగంగా మండలంలోని జీవరాల్ల మల తండాలో ఎమ్మెల్యే శ్రీదేవి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను గిరిజనులకు వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వైకాపా పాలనలో కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హత కలి గిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. గ్రామంలో వివిధ కాలనీలలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దూదే కొండ సర్పంచ్ రహమాన్, ఎంపీపీ నారాయణ దాసు, ఎంపీడీవో పార్థసారథి, వైసీపీ మండల కన్వీనర్ కారం నాగరాజు, జిల్లా అధికార ప్రతినిధి శ్రీరంగడు, వైస్ ఎంపీపీ బలరాముడు, కో ఆప్షన్ సభ్యులు నజీర్, ఎస్టీ సెల్ జిల్లా కార్యదర్శి భాస్కర్ నాయక్, వైసిపి నాయకులు నరసింహ ఆచారి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : స్వామి వివేకానంద 161వ జయంతి వేడుకలు గురువారం స్థాని క ఎస్టీయూ కార్యాలయంలో ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్టీ యూ నాయకులు నాగరాజు, నర సింహులు,వీర చంద్ర యాదవ్ మాట్లా డుతూ నేటి యువతకు దిక్సూచిగా స్వామి వివేకానంద నిలుస్తున్నారని తెలిపారు. స్వామి వివేకానంద జీవిత చరిత్ర అనుసరణీ యమని, దేశ ఆవునత్యాన్ని నల దిశలా చాటిన యుగపురుషుడని యువ తకు స్ఫూర్తి ప్రదాత అన్నారు. రామకృష్ణ మఠం వ్యవస్థాపకుడు స్వామి వివేకానందని గుర్తు చేశారు. అనంతరం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.సుంకన్న,రామంజి,మహాదేవప్ప, శ్రీనివాసులు, జంబు లయ్య, జ్యోతి మూర్తి,రంగస్వామి,షేక్షావలి,రంగన్నగౌడ్ తదితరులున్నారు.

ప్రజలందరికీ ఉపాధి పనులు కల్పిస్తాం

విశాలాంధ్ర-మద్దికెర : మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని ప్రజలు ఎవరు వలసలు వెళ్ళకండని ఉపాధి పనులు కల్పిస్తామని ఏపీఓ రవీంద్ర తెలిపారు.గురువారం మండల కేంద్రమైన మద్దికెర గ్రామంలోని పంచాయతీ కార్యాలయం నందు గ్రామసభ నిర్వహించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ పనులు పూర్తికావస్తు న్నాయని రైతులు వలస వెళ్ళకండని ప్రతి కుటుంబానికి పనులు కల్పిస్తామన్నారు. పనులు కావలసినవారు సంబంధిత ఉపాధి కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు.నేడు గత ఏడాది నుండి ఇప్పటివరకు జరిగిన ఉపాధి పనులపై సామాజిక తనిఖీ సమావేశము నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలి

విశాలాంధ్ర - ఆస్పరి : గ్రామీణ క్రీడలను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని ఎస్సై వరప్రసాద్ అన్నారు. బుధవారం సంక్రాంతి పండుగ మరియు జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని నారాయణ ప్రైమ్ స్కూల్ ఆధ్వర్యంలో కబడ్డీ మరియు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముందుగా ఎస్ఐ వరప్రసాద్ను కరస్పాండెంట్ నరేష్ ఆచారి శాలువా పూలమాలతో సన్మానించారు.ఎస్ఐ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని ప్రతి విద్యార్థి క్రీడల్లో పాల్గొనాలని ప్రోత్సహించారు.గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. నారాయణ ప్రైమ్ స్కూల్ అకడమిక్ డీన్ సతీష్ కుమార్, ఉపాధ్యయులు అరుణ,జోష్న,రమ,రేష్మ, గౌశియ, నారాయణ, రామకృష్ణ,ఎస్ఎఫ్ఐ నాయకులు రవి పాల్గొన్నారు.

అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర - పెద్దకడబూరు : అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడమే వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ లక్ష్య మని మంత్రాలయం ఎమ్మె ల్యే వై.బాలనాగిరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని బాపులదొడ్డి గ్రామ ంలో గ్రామ సర్పంచ్ చిన్న మహాదేవ,వైసీపీ వైకా పా నేత మహాదేవ ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతి ఇంటింటికి తిరుగుతూ వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరించారు. అర్హత ఉండి పథకాలు అందకపోతే తన దృష్టికి తెస్తే తప్పనిసరిగా న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. వైసీపీ రాష్ట్ర యువనాయకులు ప్రదీప్ రెడ్డి, మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర రెడ్డి, మాజీ ఎంపిపి రఘురామ్,నాయకులు విజయేంద్ర రెడ్డి, శివరామిరెడ్డి, అయ్యప్ప, మూకిరెడ్డి, హరిశ్చంద్ర, ఈరన్న, గాదిరెడ్డి పాల్గొన్నారు.